

కోనరావుపేట: మామిడిపల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నేతలు



వేములవాడలో చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఊట్‌పల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

# గుబాళిస్తున్న 'గులాబీ'ల ప్రచారం

- ఊరూరా కలియతిరుగుతున్న బీఆర్ఎస్ నేతలు
- చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఓట్ల అభ్యర్థన



కల్వకోటలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నివేదిత



రుద్రంగి: మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, నవంబర్ 17: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు కోసం ఆయన కూతురు నివేదిత శుక్రవారం కల్వకోట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరారు. అలాగే భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదె హన్మక్క, ఎంపీటీసీలు ఆదె రాజన్న, సుధవేని లక్ష్మి, భూమేశ్ గౌడ్, సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, అంగడి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ గాజి పాషా, సింగిల్ విండో చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, నాయకుడు బంగారు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు అండగా కులసంఘాల తీర్మానం

కథలాపూర్, నవంబర్ 17: బొమ్మెన గ్రామంలో యాదవ సంఘం, పద్మశాలీ సంఘం సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్‌కు మద్దతుగా మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం పద్మశాలీ సంఘం సభ్యులు బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బాపురెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్ పిడుగు లావణ్య, తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ బాలె రూపిక, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కేతిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఓసీ సెల్ మండలాధ్యక్షుడు రొక్కం హరీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అక్కెల మారుతి, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి వెంకటస్వామి, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు చెక్కపల్లి రాజ్‌కుమార్, నాయకులు కొమ్ముల కిషన్‌రెడ్డి, తాటికొండ గోవర్ధన్, రాజు, గంగాధర్, రంజిత్, హరీశ్, నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోతారంలో చల్మెడ కూతురు నివేదిత

కథలాపూర్, నవంబర్ 17: పోతారం గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని చల్మెడ కూతురు నివేదిత శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్మపరి జలేందర్, ఉప సర్పంచ్ పాలెపు లత, గణేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నారపు నర్సయ్య, నాయకులు కల్లూరి రమేశ్, యాటకర్ల అశోక్, పాలెపు సత్తయ్య, రాజేందర్, నరేశ్, వెంకటేశ్, మహిపాల్, నారాయణ, లక్ష్మి, శాంత, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ సమక్షంలో చేరికలు


కథలాపూర్, నవంబర్ 17: ఊట్‌పల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు శుక్రవారం వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వారికి చల్మెడ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేసేందుకు అందరం కలిసికట్టుగా కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జెల స్వామి, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మల్లేశం, అంజయ్య, ఆర్ఎంపీ రాపల్లి మధు, యువకులు అనిల్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు రవి, ఉప సర్పంచ్ గణేశ్, సీనియన్ నాయకుడు ఏజీబీ మహేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్‌పూర్ గ్రామంలో ఎంపీపీ

గంభీర్‌పూర్ గ్రామంలో ఎంపీపీ జవ్వాజి రేవతి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతు సింధూజ, రాజశేఖర్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, నాయకులు శీలం మోహన్‌రెడ్డి, ఎన్నమనేని సాగర్‌రావు, తుర్తి దేవేందర్, పబ్బ శ్రీధర్, గండి తిరుపతి, రంగు తిరుపతి, ఓలెపు మారుతి, మ్యాదరి వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చల్మెడకు మద్దతుగా ప్రచారం

రుద్రంగి, నవంబర్ 17: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని 96వ బూత్‌లో ఎంపీటీసీ మంచె లావణ్య–రాజేశం, బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.





బొమ్మెనలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు; చందుర్తి: చల్మెడకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న యువజన విభాగం నాయకులు

## బూత్ స్థాయి కార్యకర్తలదే కీలకపాత్ర

వీర్నపల్లి, నవంబర్17: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ స్థాయి కార్యకర్తలే కీలకపాత్ర పోషించాలని బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్‌ల వారీగా ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. రామన్న గెలుపుకోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఇక్కడ సర్పంచ్ పాటి దినకర్, ఉపసర్పంచ్ బోయిని రవి, గ్రామాధ్యక్షుడు కమటం నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, నేతలు రాజేశ్‌బాబు, శేఖర్, లక్ష్మణ్, రాకేశ్, తిరుపతి, దేవేందర్, కరుణాకర్ ఉన్నారు.

## సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



గంగాధరలో నిర్వహించిన సీఎం సభకు తరలి వెళ్తున్న బోయినపల్లి మండల నాయకులు , ప్రజాప్రతినిధులు

బోయినపల్లి, నవంబర్ 17: గంగాధరలో శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ సభకు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఇక్కడ నాయకులు గుంటి శంకర్, భీమనాథుని రమేశ్ , బొజ్జ ప్రభాకర్, నల్లగొండ అనిల్ కుమార్, దాసరి సుధాకర్, కన్నం సాగర్, ఎడపల్లి శ్రీరాములు, వాసాల శ్రీనివాస్, దూస రామాంజనేయులు, భోయిని రాజు, పెగ్గర్ల శంకరయ్య ఉన్నారు.

## సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాగి శేఖర్, పక్కన సుంకె

మల్యాల, నవంబర్ 17: గంగాధరలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ ముగింపు చేసుకుని సీఎం కేసీఆర్ తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకుడు నాగి శేఖర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైకేల్ శ్రీనివాస్, చొప్పదండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఉన్నారు.

## నేడు కథలాపూర్ మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

కథలాపూర్, నవంబర్ 17: మండలంలోని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొంటున్నారని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 8 గంటల వరకు పోసానిపేట, కథలాపూర్, సిరికొండ, పెగ్గెర్ల, ఊట్‌పల్లి, భూషణరావుపేట, చింతకుంట, రాజారాం తండా గ్రామాల్లో ప్రచారం చేస్తారని చెప్పారు.

## గంగాధరకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



బల్వంతాపూర్ నుంచి గంగాధరకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మల్యాల, నవంబర్ 17: గంగాధరలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఇక్కడ జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘాల అధ్యక్షులు రాంలింగారెడ్డి, మధుసూదన్‌రావు, సాగర్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, నాయకులు నేరెళ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఆసం శివకుమార్, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



గంగాధర సభకు తరలివెళ్తున్న మహిళలు, కార్యకర్తలు

కొడిమ్యాల, నవంబర్ 17: మండలం నుంచి గంగాధరలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, బండ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ ప్రజలను తరలించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్ , నవంబర్ 17 : కార్తీకమాసం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం శుక్రవారం భక్తులతో రద్దీగా కనిపించింది. భక్తులు వేకువజామునే పవిత్ర స్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించుకున్నారు. రాజన్నకు ప్రీతిమొక్కైన కోడెమొక్కును తీర్చుకున్నారు. శీఘ్ర, ధర్మదర్శనం కోసం క్యూలో ఆలయంలోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. 15 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని, రూ.16 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

## ఘనంగా నాగుల చవితి

వేములవాడ టౌన్, నవంబర్ 17: కార్తీకశుద్ధ చవితి సందర్భంగా శుక్రవారం వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వరాలయంలో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పాములపుట్ట వద్దకు చేరుకుని నాగదేవతకు నైవేద్యంగా సమర్పించారు.